ముమ్మరంగా పారిశుధ్య పనులు

విశాలాంధ్ర - రామభద్రపురం: వచ్చే నెల జూన్ 5, 6, 7 తేదీలలో తారాపురములో జరగనున్న చింతాలమ్మ తల్లి గ్రామ దేవత పండగ సందర్భంగా గ్రామంలో శుక్రవారం పారిశుధ్య పనులు ముమ్మరంగా గ్రామస్తులు చేపట్టారు. గ్రామంలో ఇసుకపేట వద్ద నల్ల నల్లగెడ్డలో ఉన్న చెత్త చెదారమును బయటికి తీసి ట్రాక్టర్లతో ఊరికి దూరంగా తరలించారు. ఎవరైనా చెత్త వేస్తే జరిమానా వేస్తామని సర్పంచ్ బెవర రమణమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలమ్మ తల్లి కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర - బొబ్బిలి : స్థానిక కోర్టులో శనివారం ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం వరకు మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి టి.వాసుదేవన్ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి జె.సౌమ్య జోష్ఫ్వని, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.సరోజనమ్మలు మూడు బెంచీలలో ఈ జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నారు. సత్వర న్యాయం కోసం ఇరు వర్గాలు రాజీమార్గం ద్వారా జాతీయ లోక్ అదాలత్ లో కేసులను పరిష్కారం చేసుకుంటే విలువైన సమయంతో పాటు డబ్బులు ఆదా అవుతుందన్నారు. ఈ అవకాశాన్ని కోర్టు పరిధిలో ఉన్న వ్యక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - గుర్ల: మండలంలోని నడుపూరు రైతు భరోసా కేంద్రం వద్ద మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు శుక్రవారం ప్రారంభించారు. మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్నలు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గూడెం సొసైటీ చైర్మన్ రెడ్డి మురళి, బంగారునాయుడు, మణి, సర్పంచ్ కర్రోతు తాతమ్మ, అప్పలరాజు, వివిధ గ్రామాల సర్పంచులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో బోరుకు శంకుస్థాపన

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణం కొత్త కుమ్మరి కాలనీలో ఎంపీపీ నిధులు సుమారు 1,25,000 రూపాయలతో శ్మశాన వాటికలో బోరుకు మండల సీనియర్ నాయకులు ఇప్పిలి అనంతం, చీపురుపల్లి మండల వైసీపీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, యువ నాయకులు బెల్లాన వంశీకృష్ణలు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఇప్పిలి అనంతం, మండల పార్టీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, యువ నాయకులు బెల్లాన వంశీకృష్ణ, సర్పంచ్ ప్రతినిధి మంగళగిరి శ్రీనివాసరావు, ఎంపీటీసీ గెరిడీ రామదాసు, బి.జె.పి రామారావు, వార్డు మెంబర్లు సూరు దుర్గారావు, కర్లపు ఆది, సూరు కుమార్, సచివాలయ కన్వీనర్ ఒమ్మి రమేష్, చీపురుపల్లి మండల పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మొండేటి కిషోర్ పాల్గొన్నారు.

21 నుండి గ్రామ దేవతల పండగ

విశాలాంధ్ర - గరివిడి : పట్టణంలో కొండపాలెం పంచాయతీలో ఈ నెల 21, 22, 23 తేదీలలో గ్రామ ఆది దేవతలు మరిడమ్మ తల్లి, బంగారమ్మ తల్లి, పైడితల్లమ్మ తల్లుల గ్రామదేవతల పెద్ద పండుగ నిర్వహిస్తున్నట్లు ఆ పంచాయతీ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాల పోస్టర్‌ను జెడ్పీటీసీ సభ్యులు వాకాడ శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దళితవాడలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి: సీపీఐ

విశాలాంధ్ర - బొబ్బిలి: మండల పరిధిలో ఉన్న దళితవాడలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న డిమాండ్ చేశారు. శుక్రవారం బొబ్బిలి మండల పరిధి సిహెచ్ బొడ్డవలస దళిత వాడలో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ అధికారం చేపట్టినప్పటి నుండి దళితవాడలో మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలకు మళ్లించి దళితులకు అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ చాలా దళిత వీధుల్లో మంచినీరు, సిసి రోడ్లు, కాలువలు, డ్రైనేజీ సమస్యలతో దళితులు సతమతమవుతున్నారని అన్నారు. వర్షాకాలం వచ్చిందంటే ఊర్లో ఉన్న డ్రైనేజీ మొత్తం దళితవాడలోనే నిల్వ ఉంటుందని తద్వారా అనేకమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. గత ప్రభుత్వం వేసిన అరకొర సిసి రోడ్ల తప్ప వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా ఎటువంటి అభివృద్ధి దళితవాడలకు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వి.కృష్ణ, సీపీఐ శాఖ సభ్యులు కే సంజీవి, కె గణేష్, రవి, కే ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో సత్యా కళాశాల విద్యార్థులకు పతకాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో కరాటే కోచ్ కె.సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న వివిధ విద్యార్థులు అనకాపల్లిలో జరిగిన 14వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్విటేషనల్ కెన్యు రియూ కరాటే ఛాంపియన్షిప్‌లో మన పట్టణం నుంచి పాల్గొని కాటా, కుమిటి విభాగంలో స్వర్ణ, రజిత, కాంస్య పతకాలను సాధించారు. వీరిలో ఎస్.శ్రీకాంత్ కాటా, కుమిటిలో స్వర్ణ పతకాలు, ఎం.హేమంత్, కాటాలో స్వర్ణము కుమిటీలో రజిత పతకం, కె.భువనకృతి కాటాలో స్వర్ణము కుమిటీలో రజిత పతకం, కుషల కుమార్ కాటా, కుమిటి రజిత పతకం, పి.కుష్వంత్ కుమార్, బి.హస్వంత్ కాటాలు రజిత పతకం, కుమిటీలో కాంస్య పతకం, పి.సాత్విక కుమారి, టి.జాగృతి కుమారి, టి.తేజశ్రీ, శివ శ్రీ హర్ష, మాస్టర్. బి. షణ్ముఖ శ్రీకర్, టి.మోక్షిత్, కె.హేమంత్‌లు కాటా, కుమిటి విభాగంలో కాంస్య పతకాలు గెలిచారు. అభినందన సభలో కళాశాల సంచాలకులు డాక్టర్. ఎం.శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం.వి. సాయి దేవ మణి, కళాశాల ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్. ఎం.సత్యవేణి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

కోర్ట్ తీర్పును స్వాగతిస్తున్నాం

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు



విశాలాంధ్ర - విజయనగరం: జీవో నెం 1పై న్యాయస్థానం తీర్పును స్వాగతిస్తున్నామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు అన్నారు. ఈ జీవో పై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిల్ వేశారన్నారు. ప్రతి పక్షాల గొంతు నొక్కేందుకు రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అప్రజాస్వామిక పద్ధతిలో జివో 1 తీసుకు వచ్చిందని, దీనిపై విపక్షాలు నిరసన కూడా వ్యక్తం చేశాయన్నారు. ప్రజా స్వామ్యంలో రాజకీయ పక్షాలకు వారి అభిప్రాయాలను తెలిపే హక్కు వుంటుందని, దానిని కాదని ఆంక్షలతో ప్రతి పక్షాల గొంతునొక్కేందుకు ప్రభుత్వం ప్రయత్నిం చిందన్నారు. జీవోను చూపి అరెస్టులు, కేసులకు తెగబడింద న్నారు. న్యాయ పోరాటం ఫలితంగా వెలువడిన తీర్పును చూసైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని, ఇకనైనా ప్రజాస్వామ్య విలువలకు ప్రభుత్వం కట్టుబడి వుండాలని కామేశ్వరరావు కోరారు.

రహదారులను ప్రారంభించిన కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: నగరంలోని 43వ డివిజన్ ఉడాకాలనీ, ఫేజ్ 1నందు 15.70 లక్షల రూపాయలతో చేపట్టిన రహదారులను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభించారు. ఆయన రాకను పురస్కరించుకుని స్థానికులు పెద్ద ఎత్తున హాజరై ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్చార్జ్ డాక్టర్ వి ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రాంతాలలో ప్రజావసరాలను తీర్చేదిశగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రధాన జంక్షన్ల అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. గతంలో మంత్రులుగా, కేంద్ర మంత్రులుగా ఉన్నప్పటికీ నగరంలో అభివృద్ధి మాత్రం శూన్యంగానే ఉండేదన్నారు. కేవలం నాలుగేళ్లలో నగరాభివృద్ధి ఏ విధంగా ఉంటుందో చేసి చూపిన ఘనత కోలగట్లకే దక్కిందన్నారు. కార్పొరేషన్ స్థాయికి తగ్గ అభివృద్ధిని చేసి నిరూపించారని కొనియాడారు. డివిజన్ కార్పొరేటర్ దాసరి సత్యవతి మాట్లాడుతూ తమ డివిజన్లో ఎన్నడూ లేనివిధంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అభివృద్ధిని చేసి చూపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతి దేవి, వంతరం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

18న చంద్రబాబు పర్యటన విజయవంతం చేయండి

- మాజీ ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర - శృంగవరపుకోట: మే 18న జరగబోయే 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొంటున్న టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పిలుపునిచ్చారు. శృంగవరపుకోట మండలం కేంద్రంలో ఉన్న టీడీపీ ముఖ్య నాయకులతో మాజీ ఎమ్మెల్యే లలితకుమారి శుక్రవారం సమావేశమై మాట్లాడారు. 18వ తేదీన జరగబోయే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమములో భాగంగా ఏర్పాటు చేసే బహిరంగ సభ, రోడ్ షోకు శృంగవరపుకోట మండలంలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ అభిమానులు అందరూ భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, గ్రామ కమిటీ అధ్యక్షులు కె.మల్లేశ్వరరావు, మండల పార్టీ ప్రచార కార్యదర్శి క్లస్టర్ ఇంచార్జ్ ఇందుకూరి శ్రీను రాజు, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పల రాజు (సాయిరాం), విశాఖ టీడీపీ పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, నియోజకవర్గ ఐటీడీపీ కార్యదర్శి అనకాపల్లి చెల్లయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు వాకాడ బాల ఈశ్వర్ భరత్ (బాలు), వార్డు మెంబర్ యలమంచిలి అక్కునాయు డు, సరిపల్లి రామకృష్ణ, గనివాడ బంగారు నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు పెదగాడ రాజు, వసంత సత్యారావు, మోపాడ చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు. జీఓ నెం 1 రద్దు చేస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రతిపక్షాల గెలుపుగా మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అభివర్ణించారు. జీఓ నెం 1 నకలు కాపీ పత్రాలను చింపివేసి తెలుగు తమ్ముళ్లు ఆనందంతో సంబరాలు చేసుకున్నారు.

జీవో నెం.1 రద్దు పట్ల హర్షం

విశాలాంధ్ర - డెంకాడ: హైకోర్టులో జీవో నెంబర్ 1ని రద్దుచేసి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పిందని నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జి కర్రోతు బంగారు రాజు అన్నారు. టీడీపీ మండల కార్యాలయంలో శుక్రవారం డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హైకోర్టు తీర్పు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టులా ఉందని ఇకనైనా ఇటువంటి చీకటి జీవోలను తీసుకురావద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు సువ్వాడ రవి శేఖర్, భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, పూసపాటిరేగ మండల పార్టీ అధ్యక్షులు మహంతి శంకర్రావు, పార్లమెంట్ అధికార ప్రతినిధి గేదెల రాజారావు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను విద్యార్థులు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - తెర్లాం: తెర్లాం శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలచే పద్యములు గద్యములు నేర్పించారు. నైతిక విలువలు పెంచే పుస్తకాలు పఠనం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సీహెచ్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ విత్తనాలు అందుబాటులో ఉంచాలి

విశాలాంధ్ర - గంట్యాడ: రైతులకు ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని ఎంపీపీ హైమావతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం చైర్మన్ రంది రామనాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ హైమావతి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. వరి విత్తనాలను ముందుగా రైతు భరోసా కేంద్రంలో నిల్వ చేయాలని, ప్రైవేటు డీలర్ల వద్ద ఉన్న విత్తనాలను అధికారులు పరిశీలించిన తర్వాత మాత్రమే రైతులకు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్, జడ్పీటీసీ వి.నరసింహమూర్తి, సబ్ డివిజన్ ఏడీఏ నాగభూషణం, సలహా మండలి సభ్యులు ఏవో శ్యామ్ కుమార్, పశువైద్యాధికారి సత్యనారాయణ, ఎలక్ట్రికల్ జేఈ నాయుడు, సీఎస్‌డీటీ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు పనుల ప్రతిపాదనలు సమర్పించాలి: కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన పనుల ప్రతిపాదనలు తక్షణమే సమర్పించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం, ఉపాధి హామీ పథకంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు, సిబ్బందితో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రూ.124 కోట్ల విలువ గల పనులు చేసే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రతీ సచివాలయం పరిధిలో రూ.40 లక్షల పనులు చేసుకునే అవకాశం ప్రభుత్వం జిల్లాకు కల్పించిందని వివరించారు. 83 సచివాలయాల పరిధిలో రూ.40 లక్షల విలువగల పనులు చేయుటకు పనులు మంజూరు చేశామని చెప్పారు. సచివాలయం పరిధిలో తిరిగి పనులు గుర్తించి ప్రతిపాదనలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. పార్వతీపురం రెవిన్యూ డివిజన్ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం పనులను పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, పాలకొండ రెవిన్యూ డివిజన్ పరిధిలో సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పర్యవేక్షణ అధికారులుగా నియమించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణుచరణ్, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కల్పనాకుమారి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజీ, జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారి ప్రభాకర రావు, మునిసిపల్ కమీషనర్లు జె. రామ అప్పల నాయుడు, హెచ్. శంకరరావు, ఎస్. సర్వేశ్వర రావు, జిల్లా ప్రజా ఆరోగ్య శాఖ అధికారి కె.జి.ఎన్.నరసింగ రావు, డిఇలు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

జోగమ్మపేట సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు

విశాలాంధ్ర - సీతానగరం: భోగితల్లి పండుగకు ముందు ఎంత ప్రాధాన్యత ఇచ్చి గ్రామాన్ని శుభ్రంచేశారో పండుగ తరువాత కూడా గ్రామాన్ని శుభ్రం చేయడంలో జోగమ్మపేట సర్పంచ్ కల్యంపూడి సింహాచలం ప్రత్యేకశ్రద్ధ తీసుకొని అన్నివీదులను దగ్గరుండి శుక్రవారం సాయంత్రం శుభ్రం చేయించారు. గ్రామంలో సర్పంచ్‌తోపాటు సుబ్బమ్మ పేరంటాల యువత, పెద్దలు, ప్రజలంతా కలిసి రోడ్డుకు ఇరువైపులా ఇప్పటికే పెద్ద ఎత్తున చెట్లును నాటడం జరిగింది. ఎప్పటికప్పుడు రోడ్లను శుభ్రం చేయడం నిత్యం ఇక్కడ చేస్తున్నారు. పండుగను పురస్కరించుకుని పార్వతీపురం- బొబ్బిలి ప్రధాన రహదారిపై ఉండే జోగమ్మపేట ముఖద్వారంను ఏర్పాటుచేసి పండుగకు వచ్చిన వారు ముక్కుమీద వేలు పట్టుకునేలా చేశారు. పండుగ సంధర్బంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ, విద్యుత్ లైట్లు తదితర ఏర్పాట్లలో సీతానగరంకు పోటీగా నిలిచారు. మండలంలో పండుగ ప్రశాంతంగా జరిగేందుకు పోలీస్,విద్యుత్, వైద్య,పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సహకారాన్ని అందించారు. పండుగ ఐదుగ్రామాల్లో కోడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చాలా సంతోషకరమని ఎస్ఐ నీలకంఠం తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - బెలగాం: సీజనల్ వ్యాధులపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసి తగు నివారణ చర్యలను వైద్య సిబ్బంది చేపట్టాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన పార్వతీపురం మండలం గంగాపురం, కోరి, కవిటిబద్ర గ్రామాలను శుక్రవారం సందర్శించారు. హెల్త్ వెల్నెస్ కేంద్రాన్ని తనిఖీ చేసి మందులు, పరీక్షల కిట్లు, రికార్డులు పరిశీలించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జ్వర నిర్ధారణ పరీక్షలు, మందులు గ్రామాల్లో అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం డీఐఓ జగన్మోహనరావు ఉపాధి పనులు నిర్వహిస్తున్న వారివద్దకు వెళ్ళి వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జయగౌడ్, సరోజిని, భారతి , ఆశా కార్యకర్తలు ఉన్నారు.

ప్లాస్టిక్ రహిత పార్వతీపురమే లక్ష్యం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: ప్లాస్టిక్ రహిత పార్వతీపురమే లక్ష్యం కావాలని ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ బోగి ఈశ్వరరావు ఆకాంక్షించారు. ఈమేరకు జట్టు ఆశ్రమం నిర్వాహకులు పద్మజ ఆధ్వ ర్యంలో చిత్తశుద్ధితో చెత్తశుద్ధి కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. అందులో భాగంగా పార్వతీపురం పుర పాలక సంఘం కార్యాలయం నుంచి పార్వతీపురం మార్కెట్ యార్డు ఎదురుగా ఉన్న పలు వీధుల్లో ప్రదర్శన చేస్తూ జట్టు ఆశ్రమం వరకు ప్లాస్టిక్ వల్ల వచ్చే నష్టాలను వివరిస్తూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బోగి ఈశ్వరరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత పార్వతీపురం కోసం జరిగే కార్యక్రమాలలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు బాలకృష్ణ, కవులు, రచయితలు, పక్కి రవీంద్ర, మళ్లిపురం జగదీశ్, ఇంజనీర్, రఘు, గ్రంథాలయ సంఘం జిల్లా అధ్యక్షులు శివ కేశవరావు, జన విజ్ఞాన వేదిక నాయకులు రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

వైద్య రంగంలో నర్సుల పాత్ర కీలకం

విశాలాంధ్ర - కురుపాం: వైద్య రంగంలో నర్సుల పాత్ర కీలకమైందని, వారు అందించే అంకిత భావంతో కూడిన సేవలు సగం రోగాలను నయం చేస్తాయని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ శోభారాణి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా నర్సులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి మదర్ ఆఫ్ మోడరన్ నర్సింగ్ ఫ్లోరెన్స్ నైటింగేల్కు నివాళులు అర్పించి ఆసుపత్రిలో ఉత్తమ స్టాఫ్ నర్సులుగా సీత, మణిలకు అవార్డులు అందజేశారు. ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు ఆశ, సుకృత, సాయి ఠాగూర్, హెడ్ నర్సు ఈశ్వరమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దాహార్తిని తీరుస్తున్న మీకై...మేము వెల్ఫేర్ అసోసియేషన్

విశాలాంధ్ర - సాలూరు టౌన్: ప్రజల దాహం తీరుస్తున్న మీకై మేము వెల్ఫేర్ అసోసియేషన్ సేవా దృక్పథాన్ని పలువురు కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా వ్యవస్థా పకులు, అధ్యక్షులు డా. ఇప్పిలి దిలీప్‌కుమార్ మాట్లాడారు. మేము మా తోటి మిత్రులతో కలిసి అన్నదానం, రక్తదానం, వస్త్ర దానం, నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడం ఇటువంటి అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు లేదా ఆర్థికంగా సహాయం చేయడం జరుగుతుందన్నారు. అలాగే వేసవిలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్నామన్నారు. అలాగే దాతల సహకారంతో మజ్జిగను కూడా అందజేస్తున్నట్టు తెలిపారు.

విద్యుత్ షాక్‌కు గురై ఏనుగులు మృతి

విశాలాంధ్ర - పాలకొండ: అభయారణ్యంలో నుండి జనారణ్యంలోకి వచ్చిన ఏనుగులు గుంపు మృత్యువాతకు గురైన సంఘటన చోటు చేసుకుంది. ఆంధ్రా, ఒడిస్సా సరిహద్దు ప్రాంతం నుండి మూడు నెలల క్రిందట వంశధార నదీ తీరం దాటిన అరు ఏనుగుల గుంపు తువ్వకొండ గిరిజన గ్రామాలు బొమ్మిక, మనుమకొండ, పాలవలస, కొత్తగూడ గ్రామాల్లో సంచరిస్తున్న అరు ఏనుగుల గుంపు గురువారం రాత్రి ప్రధాన రహదారి వైపు వస్తూ బొమ్మిక, కాట్రగాడ గ్రామాల మధ్య ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు తగిలి షాక్ గురైన నాలుగు ఏనుగుల గుంపు సంఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోగా మరో రెండు ఏనుగులు తువ్వ కొండల వైపు వెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. అటవీ శాఖ డి.ఎఫ్.వో ప్రసూన మాట్లాడుతూ ఆరు ఏనుగుల గుంపు ప్రమాదవశాత్తు అనుకోని సంఘటనలో విద్యుత్ షాక్‌కు గురై నాలుగు ఏనుగులు గుంపు మృత్యువాత పడ్డాయన్నారు. విశాఖపట్నం జూ పార్క్ సిబ్బంది పోస్టుమార్టం నిర్వహించారు.

నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

విశాలాంధ్ర - మక్కువ: మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలం పంచాయతీలో అంటి వలస గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి ప్రజలు విద్యుత్ ఇబ్బందులను ఎదుర్కొంటున్న తరుణంలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో వారి ఇబ్బందులు తొలగినట్లయింది. ప్రమాదకరంగా ఉన్న స్తంభాల స్థానంలో నూతన స్తంభాలను సర్పంచ్ ఒంటి రామలక్ష్మి సమక్షంలో లైన్‌మెన్ శంకరరావు, గ్రామస్తులు ఏర్పాటు చేశారు. ఈ మేరకు శాంతరావు, లైన్‌మెన్ శంకరరావును, సర్పంచ్‌ను గ్రామస్తులు అభినందించారు.

హైకోర్టు తీర్పు జగన్‌కి చెంప పెట్టు

విశాలాంధ్ర - సాలూరు రూరల్: రాష్ట్రంలో ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న సభలు, రోడ్ షో, ర్యాలీలపై ఆంక్షలు విధిస్తూ ప్రభుత్వం తీసుకువచ్చిన జిఓ నెంబర్ 1ను హైకోర్టు కొట్టివేయడం శుభపరిణామని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యు రాలు గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శుక్రవారం రాజమండ్రిలోని వేమగిరివద్ద జరుగుతున్న మహానాడు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె అక్కడ నుంచి చరవాణిలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగు తుందన్నారు. అందుకు నిదర్శనమే జగన్ తెచ్చిన జీవో నంబర్ 1 అని విమర్శించారు. ప్రతిపక్షాల రోడ్ షోలను కట్టడి చేసి జగన్మోహన్ రెడ్డి మాత్రం సభలు,సమోవేశాలు యధేచ్ఛగా నిర్వహిస్తు న్నారన్నారు. జిఓ నెంబర్ 1 అనేది కేవలం ప్రతిపక్షాలపై కక్షసాధింపు కోసమే అమలు చేశారన్నారు. అటువంటి జిఓ ని హైకోర్టు కొట్టివేసి పౌరుల ప్రాథమిక హక్కులకు రక్షణ కల్పించిందన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరిస్తాం: ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని ఎమ్మెల్యే జోగారావు ఆలయ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. పట్టణ ప్రధాన రహదారిలో గల శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం వెనుక భాగాన ఉన్నటువంటి ఆవరణలో సిసి రోడ్ కాలువ నిర్మాణం చేపట్టి ఆలయ అభివృద్ధికి తమ వంతు పూర్తి సహాయ సహకారాలు సహకరించడం జరుగుతుందన్నారు. కళింగ వైశ్య సంఘం పెద్దల ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఆలయం వద్ద నిత్యం జరపబడే నిత్యన్నదానం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయ కమిటీ పెద్దలలో కలిసి ఆయన చేతుల మీదుగా పేదలకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఈఈ ప్రసాద్

విశాలాంధ్ర - పార్వతీపురం: మన్యం జిల్లా ఏపి.ఎమ్ఎస్ఐడిసి. ఈఈగా బిఎన్ ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన తరువాత జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈఈ బి.ఎన్. ప్రసాదు కలిసి బొకే అందజేసారు.

చామలపల్లి సర్పంచ్ ఉదారత

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని చామలాపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ కోలా సతీష్ తన ఉదారతను చాటు కున్నారు. చామలాపల్లి గ్రామ పంచాయతీలోని పోతి బందిపాలెం గ్రామ గిరిజన యువకులకు శుక్రవారం క్రీడా సామాగ్రిని సమకూర్చారు. గిరిజన యువకులలో క్రీడా స్ఫూర్తిని చూసిన సర్పంచ్ వాలీబాల్, నెట్, 14 మందికి ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ వేసవికాలంలో యువకులు వాలీబాల్ శిక్షణ తీసుకొని, క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అలాగే సర్పంచ్ క్రీడా సామాగ్రి పంచడంపై గ్రామస్తులు గిరిజన యువకులు హర్షం వ్యక్తం చేశారు.

ఆకలితో అలమటిస్తున్న 104 సిబ్బంది

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో 104లో పని చేస్తున్న సిబ్బందికి జీతాలు సకాలంలో అందడం లేదని, జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, తమ కుటుంబాన్ని పెంచుకోవడానికి నానా బాధలు పడుతున్నామని సిబ్బంది వాపోతున్నారు. నిత్యావసర సరుకుల కోసం దుకాణదారుల వద్దకు వెళ్తే తమ బాకీ చెల్లిస్తేనే సరుకులు ఇస్తామని తెగేసి చెబుతున్నారని అన్నారు. జీత భత్యాలు లేక రోడ్డు మీద పడే స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా 104 సిబ్బంది పెరుమాళి పీహెచ్‌సీ పరిధిలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

104 వాహన సిబ్బంది నిరసన

విశాలాంధ్ర - శృంగవరపుకోట: ఆంధ్రప్రదేశ్ 104 ఎంఎంయు ఎంప్లాయిస్ యూనియన్ పిలుపు మేరకు 104 సిబ్బంది తమ డిమాండ్‌లు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ పలుచోట్ల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దశల వారీ ఉద్యమ కార్యచరణ రూపొందించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యచరణలో భాగంగా శుక్రవారం శృంగవరపుకోట మండలం పోతనపల్లిలో 104 పైలెట్ కోటారావు, డేటా ఎంట్రీ ఆపరేటర్ మహాలక్ష్మి నల్ల బ్యాడ్జీలు ధరించి, కాళీ కంచాలు పట్టుకొని మా ఆకలి కేకలు మీకు తెలియదా అని నిరసన వ్యక్తపరిచారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో భాగంగా 104 ఉద్యోగుల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే సమస్యలు పరిష్కారం చేస్తామని 31.10.2019న ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఆరోగ్య తనిఖీలు

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో తెర్లాం-5 అంగన్వాడీ సెంటర్‌లో హెల్త్ చెకప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీహెచ్ఎస్ జీ.రాదమ్మ, ఎమ్ ఎల్ హెచ్‌పీ వై.శ్రీదేవి, అంగన్వాడీ కార్యకర్త వై.శ్రీదేవి, ఆశా వర్కర్‌లు చిన్నమ్ములు, సరోజిని పాల్గొన్నారు.

వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరంలో పుస్తకాలు వితరణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 12 రోజులుగా జరుగుతున్న వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరంలో జానా శ్రీనివాసరావు జ్ఞాపకార్థం వారి అన్నదమ్ములు కేశవ, గోవిందలు శుక్రవారం పుస్తకాలను వితరణగా అందించారు. బ్యాడ్మింటన్ శిక్షణ పొందుతున్న 75 మంది క్రీడాకారులకు క్రీడలతో పాటు చదువు కూడా ముఖ్యమేనని నానుడిని తెలియజేస్తూ పుస్తకాలు పెన్నులు, మిఠాయిలను క్రీడాకారులకు తానవరపు గోవింద, వారి స్నేహితుడు రిటైర్డ్ ఆర్మీ వెంకటరావులు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకురాలు పొట్టా కళ్యాణి, కోచులు బి.హారిక, పి.మౌనిక, క్రీడాకారులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని రాయుడుపేట గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు బెహరా వరహాలు, వెంకట రమణమ్మ దంపతుల కుమారుడు వివాహానికి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజులు వివాహానికి హాజరై వధూవరులు సత్య అప్పల చిరంజీవి, స్వాతిరాణిలను ఆశీర్వదించారు.



ఈ కార్యక్రమంలో వేపాడ, లక్కవరపుకోట ఎంపీపీలు దొగ్గ సత్యవంతుడు, గేదెల శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ వింగ్ జోనల్ ఇన్చార్జ్ మెరపల సత్యనారాయణ, పిఎసిఎస్ అధ్యక్షుడు వేచలపు రామ్మూర్తి నాయుడు, ఏఎంసీ చైర్మన్ మూకల కస్తూరి, నెడ్ క్యాప్ డైరెక్టర్ చలుమూరి పద్మ, గోకాడ సత్యం నాయుడు, బొడ్డవర అప్పారావు, సోంపురం, చామలా పల్లి సర్పంచులు మురిపిండి గంగరాజు, కోలా సతీష్, వైసిపి నాయకులు వేచలపు ఈశ్వరరావు, గంగు నాయుడు, డి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

విశాలాంధ్ర - తెర్లాం/బాడంగి: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని బాడంగి మండలం ఊడి వలస ఉపాధి హామీ చెరువు పనులు కార్మికులకు నాయకులు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరచాలని మోడీ ప్రభుత్వం చేస్తున్న అధిక రేట్లు, బ్యాంకులు ఇన్సూరెన్స్ కంపెనీలు ఆదానికి అప్పజెప్పడంపై కాంగ్రెస్ పార్టీ అధికారం ఉంటే గ్యాస్ సిలిండర్ రేటు 500 రూపాయలు తగ్గింపు రైతుకు సబ్సిడీ ఎన్నో కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పూడి రామారావు, పిసిసి కార్యవర్గ సభ్యులు ముగడ వెంకటరమణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర

విశాలాంధ్ర - మెంటాడ: ప్రజా సంక్షేమమే పాలనగా ప్రజల చెంతకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నవరత్నాల పేరట అనేక సంక్షేమ పథకాలు అందించిన పేదల ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని ఇప్పటివరకు ఎవరికైనా ప్రభుత్వం అమలు పరచిన సంక్షేమ పథకాలు అందకపోతే అలాంటివారు వారి సమస్యలను మాకు తెలియపరిస్తే పరిష్కార చర్యలు చేపడతామని డిప్యూటీ సీఎం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. శుక్రవారం పెదమేడ పల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందిన విధానం చేకూర్చిన లబ్ధి వివరిస్తూ ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్ లెట్లను పంపిణీ చేశారు. కుల మతాలకు అతీతంగా వివిధ రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆకాంక్షిస్తున్నారని అందుచేతనే గడపగడపకు కార్యక్రమం ద్వారా ప్రతి లబ్ధిదారుని అలాగే పథకాలు అందని వారిని కలిసి సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపట్టడానికి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ఆయన అన్నారు. మండుట ఎండలో కూడా కార్యకర్తలు నాయకులు ప్రజలు అభిమానులు ఎంతో ఉత్సాహంగా డిప్యూటీ సీఎం రాజన్న దొరకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి సన్యాసి నాయుడు, వైస్ ఎంపీపీ సారికి ఈశ్వరరావు, జడ్పిటిసి ప్రతినిధి లెంక రత్నకర్నా

యుడు వైఎస్సార్‌సీపీ నాయకులు చొక్కాకు సన్యాసి నాయుడు, గ్రామ సర్పంచ్ బోనెల ప్రకాశమ్మ, వైసిపి సీనియర్ నాయకులు వైస్ సర్పంచ్ పోరిపిరెడ్డి(మయూరి) అప్పల నాయుడు, మరడ సింహాచలం, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ వడ్డీ జనార్దన్, ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు వడ్డీ చిన్నారావు, బొడ్డి బుచ్చియ్య, వైసిపి జిల్లా కార్యదర్శి దగ్గ దేవుడు, బాయి అప్పారావు, రెడ్డి రాజ అప్పలనాయుడు, ఆంధ్ర సచివాలయ కన్వీనర్ పలికల అచ్చం నాయుడు, ఎంపీడీవో త్రివిక్రమరావు, హౌసింగ్ ఏఈ డేవిడ్ రాజ్ , ఏపీఎం జి.దేవుడు పాల్గొన్నారు.

18న చంద్రబాబు రోడ్ షోను విజయవంతం చేయాలి

- పార్టీ శ్రేణులకు యువనేత గొంప కృష్ణ పిలుపు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపుకోట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈ నెల 18న విచ్చేస్తున్నందున ఏర్పాటు చేసే భారీ రోడ్డు షోను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు నియోజకవర్గ యువనేత గొంప కృష్ణ పిలుపునిచ్చారు. ఎస్.కోట పట్టణంలోని ఆర్కే స్టడీ కోచింగ్ సెంటర్ ఆవరణలో శుక్రవారం సాయంత్రం గొంప కృష్ణ, టీడీపీ నేతలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ ఎస్.కోట టీడీపీ ఇంచార్జ్ ఆధ్వర్యంలో జరగబోయే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటనను అందరం కలిసి కట్టుగా విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఇక శృంగవరపుకోట నియోజకవర్గంలో టీడీపీలో రెండు వర్గాలు అని వస్తున్న ఆరోపణలను గొంప ఖండించారు. ఎవరికి టీడీపీ అధిష్టానం టికెట్ ఇచ్చినా నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసేందుకు అహర్నిశలు పాటు పడతామన్నారు. అధినేత చంద్రబాబు నాయుడు పర్యటనలో బలప్రదర్శన అనే మాటకు తావులేకుండా పనిచేస్తానన్నారు. ఇక టీడీపీ పార్టీలో తనపై వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నది అవతలి వారు కాబట్టి ఈ ప్రశ్న వారిని అడగాలని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. చంద్రబాబు నాయుడు రోడ్డు షో విజయవంతంపైనే దృష్టి సారించామన్నారు. రేవు రాబోయే కొద్ది రోజుల్లో పార్టీ అధిష్టానం అందరినీ కూర్చోబెట్టి సమన్వయ పరిచి అందరం ఒకే టీముగా ప్రజల్లోకి వెళ్లేలా చేయబోతు న్నట్లు, ఇప్పటికే ఈ విషయంపై పార్టీ వర్గాలు సమాచారం ఇచ్చారని గొంప కృష్ణ వివరించారు. లోకేష్ పాదయాత్ర 100రోజులు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని సంఘీభావంగా 7 కిలోమీటర్లు (బొద్దాం నుండి ఎస్.కోట దేవి జంక్షన్ వరకు) ఈ నెల 15న పాదయాత్ర చేపట్టనున్నామని టీడీపీ నియోజకవర్గ యువనేత గొంప కృష్ణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విశాఖ టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్, జామి మాజీ జెడ్పీటీసీ బండారు పెదబాబు, జామి మండల పార్టీ అధ్యక్షుడు లగుడు రవికుమార్, సీనియర్ నాయకులు గుమ్మడి భారతి, లగుడు ఎర్నాయుడు, ఎం.మంగరాజు, జి. వెంకటరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

సంక్షేమంతో అభివృద్ధి దిశగా రాష్ట్రం

విశాలాంధ్ర - వేపాడ: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో రాష్ట్రం అభివృద్ధి దిశగా నడుస్తుందని శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వల్లంపూడి గ్రామ సచివాలయంలో శుక్రవారం 193వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. అలాగే రాష్ట్ర ప్రజలు సంతోషంగా సుభిక్షంగా ఉండాలన్నా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలోనే సాధ్యమవు తుందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమం సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వల్లంపూడి సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమం పథకాలు అందించాలని పథకాల రూపంలో లబ్ధి పొందుతున్న లబ్ధిదారున్ని కలవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందించడంలో వాలంటీర్, సచివాలయ వ్యవస్థ పనితీరుపైనా నేరుగా లబ్ధిదారులతో మాట్లాడి అభిప్రాయాలు సేకరించి, రానున్న రోజుల్లో జగన్మోహన్ రెడ్డి పాలనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలతో ప్రజానీకం ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు సంతోషం వ్యక్తం చేయడం ఆనందదాయకమన్నారు. అలాగే ఇంతకుముందు గాని తర్వాత గాని ఏ పార్టీలు ప్రభుత్వం ఈ తరహాలో చెయ్యడం సాధ్యం కాదని అది ఒక జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చిన రాము నాయడు ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జెడ్పిటిసి శానాపతి అప్పలనాయుడు, ఏ.ఎమ్.సి చైర్మన్ మూకల కస్తూరి, నెడ్ కేఫ్ డైరెక్టర్ చలమూరు పద్మావతి, మండల పార్టీ అధ్యక్షులు మమ్ములూరి జగన్నాథం,పంచాయతీ రాజ్ జోనల్ ఇంచార్జ్ మెరపల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, ఎంపీటీసీ శానాపతి లక్ష్మీ,పిఎసిఎస్ అధ్యక్షులు వెచలపు రామ్మూర్తి నాయుడు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు గండి శ్రీరామ్మూర్తి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఈర్లే సన్యాసినాయుడు, జేసిఎస్ మండల ఇన్చార్జి బోజంకి శ్రీను,స్థానిక సర్పంచ్ రుద్ర అంజిలి, ఉప సర్పంచ్ రుద్ర వెంకటరావు, పార్టీ నాయకులు గోగాడ జగన్నాథం నాయుడు, శానాపతి ఈశ్వరరావు, కేదారి బంగారయ్య,దుల్ల అప్పన్న దొర, ఎస్ వెంకట రమణ నాయకులు పాల్గొన్నారు.

దిగ్విజయంగా గడప-గడపకూ: కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన పట్ల ప్రజాస్పందన అనూహ్యంగా లభించడంతో గడపగడపకు మన ప్రభుత్వం దిగ్విజయంగా, నిరాటంకంగా కొనసాగుతుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. నగరంలోని 30 వ డివిజన్ ధర్మపురి ప్రాంతంలో నాలుగవ రోజు గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలలో చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. ప్రజల నుండి కూడా ప్రభుత్వం పై స్పందనను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలన పట్ల, జగన్మోహన్ రెడ్డి నాయకత్వం పట్ల ప్రజలలో పూర్తి విశ్వాసం వెల్లి విరుస్తోందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రతి లబ్ధిదారులకు ఏ మేరకు ప్రభుత్వం నుండి లబ్ధి చేరిందో వివరించే బుక్లెట్లను అందజేస్తూ, కార్యక్రమం ఆసాంతం హుషారుగా సాగింది.

ఈ సందర్భంగా మేయరు విజయలక్ష్మి, జోనల్ ఇన్చార్జ్ మారెం బాలబ్రహ్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ పతివాడ గణపతిరావు మాట్లాడుతూ 30 వ డివిజన్ పరిధిలో 2 కోట్ల రూపాయలతో వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని చేపట్టి ప్రజల దాహార్తిని తీర్చే బృహత్తర కార్యక్రమాన్ని డిప్యూటీ స్పీకర్ కలగట్ల వీరభద్రస్వామి నిర్వహిస్తున్నారన్నారు. తమది చేతల ప్రభుత్వమని మరోసారి నిరూపితమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేవతి దేవి,జోనల్ ఇన్చార్జి బొద్దాన అప్పారావు,డివిజన్ ఇన్చార్జి పూసర్ల శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు చందక ఆదిలక్ష్మి, యువజన అధ్యక్షుడు సువ్వాడ జయరాం తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాఖ తీరుపై ధ్వజమెత్తిన సభ్యులు

విశాలాంధ్ర - పాచిపెంట: మండల వైద్యశాఖ తీరుపై మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ధ్వజమెత్తారు. కనీస సమాచారం ఇవ్వకుండా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతవరకు సమంజసమని వైస్ ఎంపీపీ కొరుపిల్లి రవీంద్ర కోటికి పెంట సర్పంచ్ అప్పలనాయుడు అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ ప్రమీల అధ్యక్షతన ఎంపీడీవో ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రమీల మాట్లాడుతూ అధికారుల తీరుపై మండిపడ్డారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి కొత్తపేట గ్రామానికి త్రాగునీరు అందించాలని కోటికి పెంట సర్పంచ్ యిజ్జాడ అప్పలనాయుడు అన్నారు. తర్వాత వైస్ ఎంపీపీ రవీంద్ర మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యశాఖ చేపట్టిన పనులను వివరిస్తుండగా వైస్ ఎంపీపీ రవీంద్ర, ఎంపీటీసీ దోనేరుల అచ్చయ్య, సర్పంచులు అప్పల నాయుడు, సింహాచలం మాట్లాడుతూ తమ తమ గ్రామాలలో జ్వరాలు బారిన పడుతున్నారని వెంటనే వైద్యశాఖ స్పందించి గిరిజన గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి రక్తనమూనాలు సేకరించి వైద్యం అందించాలని కోరారు. ఎంపీపీ ప్రమీల మాట్లాడుతూ తమ గ్రామంలో మలేరియా జ్వర పీడితులు ఉన్నారని సిబ్బందికి తెలిపినప్పటికీ ఎలాంటి చర్యలు లేవని మండిపడ్డారు. మలేరియా కిట్లు లేవని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మలేరియా కిట్లు లేకపోతే తనకు సమాచారం అందిస్తే పై అధికార దృష్టికి గాని జడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లే సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని అన్నారు. అంతేగాని ఒక ఎంపీపీకి నిర్లక్ష్యంగా సమాధానం చెప్తే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మీసాలు నారాయణమ్మ, కోరిపల్లె రవీంద్ర, ఎంపీడీవో ఉమామహేశ్వరి, ఎంపిటిసిలు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

వింధ్యవాసి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - దత్తిరాజేరు : వంగర సచివాలయం పరిధిలో గల వింధ్యవాసి గ్రామంలో శుక్రవారం సాయంత్రం హుషారుగా గజపతినగరం శాసనసభ్యులు బొత్స అప్పలనరసయ్య గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం యొక్క పథకాల అమలు తీరును వివరిస్తూనే గ్రామాల్లో ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. పాదయాత్రలో ఇచ్చిన నవరత్నాలను మధ్యవర్తులు, దళారులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారి వారి ఖాతాల్లోకి వేసే ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి మరొక ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి కేవలం శంకుస్థాపనలకే పరిమితం అయింది అన్నారు మాట తప్పని మడమ తిప్పని నేతగా వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జడ్పిటిసి రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీలు, బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, బీసీ సెల్ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కడుబండి రమేష్ నాయుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షులు సుమల శ్రీనివాసరావు, జిల్లా టెలికం డైరెక్టర్ దత్తి చిరంజీవి, సర్పంచులు,ఎంపీటీసీలు, వివిధ శాఖాధికారులు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర - పార్వతీపురం: రానున్న విద్యా సంవత్సరంలో ఆదర్శ పాఠశాలలలో 6వ తరగతిలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా విద్యా శాఖాధికారి ఎన్.ప్రేమ్ కుమార్ తెలిపారు. భామిని, కురుపాం, ములక్కాయవలస (మక్కువ), పూర్వహితునివలస (సాలూరు)లలో గల ఆదర్శ పాఠశాలలలో చేరుటకు ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆదర్శ పాఠశాలల్లో ఆంగ్లంలో బోధన ఉంటుందని, పాఠశాలల్లో విద్యను అభ్యసించుటకు ఎటువంటి ఫీజులుఉండవని ఆయన తెలిపారు. విద్యార్థులు వివరాలకు www.cse.ap.gov.in/apms.ap.gov.in వెబ్ సైట్ ను చూడాలని తెలిపారు. ఓసి, బిసి కులాలకు చెందిన విద్యార్థులు 2011 సెప్టెంబరు 1 నుండి 2013 ఆగష్టు 31 మధ్య పుట్టి ఉండాలని, ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన విద్యార్థులు 2009 సెప్టెంబరు 1 నుండి 2013 ఆగష్టు 31 మధ్య పుట్టిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో నిరవధికంగా 2021-22, 2022-23 విద్యా సంవత్సరములలో చదివి ఉండాలని, 2022- 23 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ప్రమోషన్ అర్హత పొంది ఉండాలన్నారు. అర్హతగల అభ్యర్థులు ఈనెల 25లోపు నెట్ బ్యాంకింగ్, క్రెడిట్, డెబిట్ కార్డులు ఉపయోగించి పేమెంట్ గేట్వే ద్వారా అప్లికేషన్ రుసుముచెల్లంచాలన్నారు. దరఖాస్తురుసుము ఓసి, బిసిలకు రూ.150/-, ఎస్సీ, ఎస్టీలకు రూ.50/- అన్నారు. 6వతరగతి ప్రవేశము నకు ప్రవేశ పరీక్షలో ఓసి, బిసి విద్యార్థులు 35 మార్కులు, ఎస్సీ ఎస్టీ విద్యార్థులు 30 మార్కులు అర్హతగా నిర్ణయించడం జరిగిందని చెప్పారు.

ఉపాధి కూలీల ధర్నాను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని, ఉపాధి కూలీల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి విడనడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పి.రాము డిమాండ్ చేశారు. శుక్రవారం గంగాపురం, సంగం వలస, ములగ, బంధలుప్పి పంచాయతీలలో గల కోరి, మడకానివలస, లక్ష్మందొరవలస, దగ్గువాణిములగ, చుక్కవానివలస గ్రామాలలో ఉపాధి కూలీలకు ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విస్తృతంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పి.రాము మాట్లాడుతూ రోజుకి 600 రూపాయలు కూలీ ఇవ్వాలని, ఒక పూట మాత్రమే పని చేపట్టాలని, 200 రోజులు పనిదినాలు కల్పించాలని, టెంటులు, మజ్జిగ, మంచినీరు సౌకర్యం కల్పించాలని, గతంలో ఇచ్చినట్లుగానే తగిన పనిముట్లు ఇవ్వాలని అన్నారు. ఉపాధి కూలీల సమస్యలు పరిస్కారం చేయాలని 15న కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో కూలీలందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.సింహాచలం, జి.అప్పలస్వామి, కల్లి అప్పారావు, ఐద్వా సంఘం నాయకులు వి.జోగులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని జగనన్న లేఅవుట్‌లోని, సొంత స్థలం కలిగిన ఇళ్ళ నిర్మాణాల లబ్ధిదారులు పనులను వేగవంతం చేయాలని మండల హౌసింగ్ ఏఈ గంటా అప్పలనాయుడు అన్నారు. మండలంలోని నల్లబెల్లి గ్రామపంచాయతీలో శుక్రవారం హౌసింగ్ ఏఈ అప్పలనాయుడు సారథ్యంలో హౌసింగ్ డే కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి జగనన్న లేఅవుట్లో 12, సొంత స్థలం కలిగిన లబ్ధిదారులు 55 కాగా మొత్తంగా 67 ఇళ్ల స్కీములు మంజూరయ్యాయి. జగనన్న లేఔట్‌కి సంబంధించి బిబిఎల్ లో4 ఇళ్లులు ఉండగా బిఎల్ స్థాయిలో 8 ఉన్నాయి. అలాగే సొంత స్థలం కలిగిన ఇల్లులు ఎన్ఎస్ లో 1, బిబిఎల్ లో 7, బిఎల్ లో 6, ఆర్ ఎల్ లో 3, ఆర్ సి లో1 ఉండగా 37 మంది లబ్ధిదారులు ఇళ్లను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ ఈర్లే సన్యాసినాయుడు బెహరా చిరంజీవి, శ్రీనివాసరావు, వీఆర్వో తాతారావు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ దేవకుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ గంగాధర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

సీబీఎస్ఈ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పోర్ట్ సిటీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: సీబీఎస్ఈ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పట్టణంలో ఉన్న పోర్ట్ సిటీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటినట్లు పాఠశాల చైర్మన్ కెపిపి రాజు (శివ) తెలిపారు. హాజరైన 86 మంది విద్యార్థులలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు రెడ్డి హాసిని 491/500 సాధించి పాఠశాల టాపర్గా నిలిచిందన్నారు. స్టేట్, సిబి ఎస్ ఈ పదవ తరగతి ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారని ఇటువంటి విజయాలు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపల్ రోయి నా ఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

14న హనుమాన్ శోభా యాత్ర

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ఈనెల 14న ఆదివారం హనుమాన్ జయంతి సందర్భంగా విజయనగరంలో కోట జంక్షన్ వద్ద సాయంత్రం 4 గంటలకు హనుమాన్ శోభా యాత్ర చేపట్టనున్నట్టు హిందూ ధర్మ రక్షా సమితి రాష్ట్ర కార్యదర్శి నందివాడ వేణుగోపాల్ రావు, జిల్లా అధ్యక్షులు రాయపాటి రామరాజు, ఆబోతుల శ్యాం సుందర్ తెలిపారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ హిందూ ధర్మ ఐక్యత చాటేందుకు భక్తులందరూ పాల్గొని ఈ హనుమాన్ శోభా యాత్రను దిగ్విజయప్రదం చేయాలని కోరారు. అలాగే జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్యాం సుందర్ మాట్లాడుతూ ఈ శోభా యాత్రను గత సంవత్సరం కంటే అద్భుతమైన రీతిలో రూపొందిస్తున్నామని, సుమారు 15 అడుగుల హనుమాన్ విగ్రహాన్ని ఈ శోభాయాత్ర ఊరేగింపులో ఉపయోగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ రక్షా సమితి జిల్లా అధ్యక్షులు రాయపాటి రామరాజు, జిల్లా కార్యదర్శి శతగోపం పార్ధసారధి, పాలు శ్రీను, బిజెపి నార్త్ జోన్ అధ్యక్షులు ఇమంది సుధీర్, రాజ్ కుమార్ హిరావత్, అంకిత్ మిశ్రా పాల్గొన్నారు.

జీవో నెం-1 రద్దు పట్ల హర్షం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 1ను హైకోర్టు రద్దు చేయడం పట్ల నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బతికి ఉందని చెప్పడానికి ఇదొక ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు. ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి రోడ్డు ఎక్కి ఆందోళన దిగడం సర్వసాధారణమని , వారి ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటి తీసుకురావడం పట్ల సర్వత్ర ఆందోళన వ్యక్తం అయిందన్నారు. ప్రజా గొంతుకుగా కాంగ్రెస్ పార్టీ ఈ ఉత్తర్వులకి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేసిందన్నారు. పిసిసి అధ్యక్షులు రుద్రరాజు నాయకత్వంలో అన్ని జిల్లాల్లో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దశల వారీ పోరాటాలను చేపట్టిందన్నారు. ఆందోళనతో పాటు వివిధ పక్షాల సహకారంతో న్యాయపోరాటం కూడా కొనసాగించిందని చెప్పారు.

104 సిబ్బంది వినూత్న నిరసన

విశాలాంధ్ర - కురుపాం: ఆంధ్రప్రదేశ్ 104 ఎంఎంయు ఎంప్లాయిస్ యూనియన్ పిలుపు మేరకు 104సిబ్బంది తమ డిమాండ్ లు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ పలుచోట్ల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దశల వారీ ఉద్యమ కార్యచరణ రూపొందించారు. ఈ కార్యచరణ లో భాగంగా ఈ రోజు కురుపాం మండలం ధర్మలక్ష్మీపురం లో 104 పైలెట్ సురేష్, డేటా ఎంట్రీ ఆపరేటర్ మురళి నల్ల బ్యాడ్జీలు ధరించి, కాళీ కంచాలు పట్టుకొని మా ఆకలి కేకలు మీకు తెలియదా అని నిరసన వ్యక్తపరిచారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర లో భాగంగా 104ఉద్యోగుల సమస్యలు తెలుసుకునీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే సమస్యలు పరిష్కారం చేస్తామని 31.10.2019న ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

రెండు వారాల్లోగా ప్రభుత్వ భవనాలు అప్పగించాలి

విశాలాంధ్ర - విజయనగరం, : వివిధ నిర్మాణ దశల్లో ఉన్న ప్రభుత్వ భవనాల పనులను పూర్తి చేసి రెండు వారాల్లోగా ఆయా శాఖలకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్ ఆదేశించారు. నిర్మాణ పనుల్లో మరింత పురోగతి కనిపించాలని, నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత కాలంలో చేరుకోవాలని సూచించారు. కారణాలు చెబుతూ కాలయపాన చేసే ఆలోచన నుంచి అధికారులు బయటకు రావాలని, సీరియస్‌గా తీసుకొని పనులను సకాలంలో పూర్తి చేయాలని నిర్దేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల తాలూక వివిధ అంశాలపై కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం, గ్రామీణ నీటి సరఫరా విభాగం, పంచాయతీ రాజ్ విభాగం, డీపీవో, జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో చేపట్టిన అనేక పనుల తీరుపై కలెక్టర్ ఆరా తీశారు. మండల వారీగా సమీక్ష నిర్వహిస్తూ లక్ష్యాలను చేరుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. జల్ జీవన్ మిషన్ లో భాగంగా ఇంటింటికీ కుళాయిలు వేయాలని, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సులను నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని, జగనన్న స్వచ్ఛ సంకల్పం పథకంలో భాగంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని, ఓడిఎఫ్ పథకంలో భాగంగా పరిశుద్ధమైన గ్రామాలను తయారు చేయాలని కలెక్టర్ నాగలక్ష్మి నిర్దేశించారు. ఇప్పటి వరకు జిల్లాలో చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు ఆన్లైన్ ప్రక్రియలో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. వీలైనంత అధిక మందికి ఉపాధి పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, వికలాంగులపై ప్రత్యేక దృష్టి సారించి అధిక పనిదినాలు లభించేలా, వేతనం గిట్టుబాటు అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అమృత్ సరోవర్ పథకంలో భాగంగా గుర్తించి చెరువులను బాగు చేయాలని, కొత్తగా గుర్తించిన వాటికి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. పంచాయతీ రాజ్ విభాగంలో చేపట్టిన సచివాలయ, రైతు భరోసా కేంద్రాలను, వెల్‌నెస్ సెంటర్లను రెండు వారాల్లోగా అందుబాటులోకి తీసుకురావాల్సిందేనని కరాఖండిగా చెప్పారు. వివిధ దశల్లో ఉన్న వాటిని అప్‌డేట్ చేయాలని సూచించారు. భవనాల ప్రస్తుత దశల గురించి అడుగుతూ రెండు వారాల్లోపు ఎన్నింటిని అప్పగించగలరు అని ఆరా తీశారు. అధికారులు చెప్పిన గడువు, భవనాల సంఖ్యలను కలెక్టర్ స్వయంగా డైరీలో నమోదు చేసుకున్నారు. రెండు వారాల తర్వాత ఈ లెక్కల ఆధారంగా మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. పనులకు సంబంధించి ఉన్నది ఉన్నట్లు చెప్పాలని ఆ మేరకే తదుపరి చర్యలు తీసుకోవాలని స్పష్టంగా చెప్పారు. ఈ వారంలో ఒక్కో ఎస్.డబ్ల్యూ.పి.సి. కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలని

నిర్దేశించారు. అలాగే ఇప్పటి వరకు జరిగిన పనులకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని సరి చూసుకోవాలని ఆయా విభాగాల అధికారులకు కలెక్టర్ సూచించారు. జగనన్న కాలనీల్లో ఇంటింటికీ కుళాయిలు వేయాలని, అవసరాల మేరకు తాగునీటి సదుపాయం కల్పించాలని సూచించారు. అంగన్ వాడీ కేంద్రాల్లో, సచివాలయాల్లో శానిటరీ కాంప్లెక్సులను నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించి మంజూరు చేసిన పనులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇక నుంచి సమీక్షలకు వచ్చేటప్పుడు పూర్తి అవగాహనతో రావాలని కొంతమంది అధికారులను ఉద్దేశించి కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో అశోక్ కుమార్, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. ఆర్.ఎస్. గుప్తా, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. ఉమా శంకర్, డ్వామా పీడీ ఉమా పరమేశ్వరి, డీపీవో శ్రీధర్ రాజా, ఆయా శాఖల ఈఈలు, డీఈలు, ఏఈలు, జేఈలు, ఎంపీడీవోలు, ఏపీడీలు తదితరులు పాల్గొన్నారు.

స్వామినాయుడు
కుటుంబానికి న్యాయం చేయాలి

విశాలాంధ్ర-జామి: మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన దళిత యువకుడు బస్సుస్వామినాయుడు మృతికి కారణమైన వారిని శిక్షించి,స్వామినాయుడు కుటుంబానికి తగిన న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం దళిత మహాసభ, బిఎస్‌పి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట దళితులు ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా దళిత మహాసభ జిల్లా అధ్యక్షుడు గంటా అప్పారావు,జిల్లా గౌరవాధ్యక్షుడు పత్రి అప్పారావు, దళిత నేత ఆతవ ఉదయ్‌భాస్కర్, బిఎస్‌పి నేత గాలి చైతన్య కుమార్ తదితరులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో ఈఏడాది మార్చి నెల 20న మరణించిన స్వామినాయుడు కేసు విషయంలో పోలీసుల తీరు అనుమానాలకు తావిస్తోందని ఆరోపించారు. ప్రమాదానికి కారణమైన ఆటోను పట్టుకుని రోజుల అనంతరం కొందరి వత్తిడికి లొంగి వదిలేసారని ఆరోపించారు.

అలాగే పోస్టు మార్టం నివేదికలో మరణించిన వ్యక్తిపేరు కాకుండా ఫిర్యాదు దారుని పేరున నివేదిక ఇచ్చిన జిల్లా వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

మృతుని కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం డిఎస్‌పి, స్థానిక సిఐలతో ఫోన్‌లో మాట్లాడిన దళిత నేతలు నాలుగు రోజుల్లో మృతుని కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఆందోళన చేస్తున్న దళితులతో ఎస్‌ఐ వీరబాబు చర్చించి ఆందోళన విరమించేందుకు కృషి చేసారు.

22న చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి: సీఐటీయూ

విశాలాంధ్ర - బొబ్బిలి : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడవద్దని, భయపెట్టి పని నుండి తప్పుకునేటట్లు చేయొద్దని, సమర్థవంతంగా నడిపి కూలీలకు మేలు చేయాలని, తగిన బడ్జెట్ కేటాయింపులు చేయాలని ఒక్క పూటే పని పెట్టాలని, 200 రోజులు పని కల్పించి 600 రూపాయలు కూలి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే 22 విజయనగరం కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా జరుగుతుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పి. శంకరరావు తెలిపారు. అలజంగి గ్రామంలో ఉపాధి కూలీలతో మాట్లాడారు. వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులు యంత్రాలతో పనులు పెరుగుదలతో కూలీ రోజులు పడిపోయాయని, వలసలు పోయి బ్రతకాల్సిన దుస్థితి నుండి మార్పు రావాలని ప్రజాసంఘాలు, వామపక్షాలు ఉపాధిహామీ చట్టాన్ని పోరాడి సాధించాయన్నారు. దీనివలన గ్రామీణ ప్రాంతంలో కూలీలు కౌలు రైతులు, రైతులు, నిరుద్యోగులకు కొంత ఊరటగా వంద రోజులు పని దొరికిందని, కూలి రేట్లు పెంచాలని, 200 రోజులు పని దినాలు కావాలని బడ్జెట్లో 2.40 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజల కోరికలు తుంగలోతొక్కిందని, ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ క్రమంగా ఎత్తివేసేందుకు పూనుకుందన్నారు. తనంతట తానుగా ఉపాధి కూలీలు పని నుండి తప్పుకునే విధంగా నిర్ణయాలు చేసిందని అన్నారు. కేంద్ర బడ్జెట్లో ఉపాధి పథకానికి 2022-23 సంవత్సరం 89,400 కోట్లు ఖర్చు చేశారు 2023- 24 సంవత్సరాలకి 60,000 కోట్లు మాత్రమే బడ్జెట్లో కేటాయించారని అన్నారు. 30% తగ్గించి పథకానికి తూట్లు పొడిచారని, మోడీ ప్రభుత్వం ఇంత దుర్మార్గానికి ఒడికడుతున్న రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి కేంద్రం పై ఒక్కమాట ఆడక పోవడం దారుణమన్నారు. ఈ ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

విశాలాంధ్ర - పార్వతీపురం : ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషిచేసి తగు చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ అన్నారు. ఉద్యోగ సంఘాల జె.ఏ.సి సభ్యులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్థానికంగా మాపరిధిలో ఉన్న సమస్యలు త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఉన్నత అధికారులు, ప్రభుత్వానికి పంపించాల్సిన ప్రతిపాదనలు అక్కడకు పంపిస్తామని చెప్పారు. ప్రభుత్వం కూడా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉందని, చక్కగా పనిచేసి ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆయన కోరారు. వివిధశాఖలకు చెందిన జె.ఏ.సి సభ్యులు తమ సమస్యలను వివరించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, ఉద్యోగ సంఘాల జె.ఏ.సి సభ్యులు, మన్యం జిల్లా ఎన్జీఓ సంఘం అధ్యక్షుడు కిషోర్, శ్రీరామ మూర్తి, జి.నాయుడు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

15న కలెక్టరేట్ ధర్నాకు కదలి రండి

విశాలాంధ్ర - బెలగాం : ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని, ఉపాధి కూలీల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి విడనడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పి. రాము డిమాండ్ చేశారు. శుక్రవారం పార్వతీపురం మండలం గంగాపురం, సంగం వలస, ములగ, బందలుప్పి పంచాయతీలలో గల కోరి, మడకానివలస, లక్ష్మందొరవలస, దగ్గువానిములగ, చుక్కవానివలస గ్రామాలలో ఉపాధి కూలీలకు ధర్నాకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ రోజుకి 600 రూపాయలు కూలీ ఇవ్వాలని, ఒక పూట మాత్రమే పని చేపట్టాలని, 200 రోజులు పనిదినాలు కల్పించాలని, టెంటులు, మజ్జిగ, మంచినీరు సౌకర్యం కల్పించాలని, గతంలో ఇచ్చినట్లుగానే తగిన పనిముట్లు ఇవ్వాలని, పని ప్రదేశంలో కూలీలు మరణిస్తే 10 లక్షలు నష్ట పరిహారం ఇచ్చి, వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పర్చాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఉపాధి కూలీల సమస్యలు పరిస్కారం చేయాలని ఈనెల 15వ తేదీన కలక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో కూలీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి. సింహాచలం, జి. అప్పలస్వామి, కళ్లి అప్పారావు, ఐద్వా సంఘం నాయకులు పి. జోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలు కాపాడండి

విశాలాంధ్ర - డెంకాడ: మండలంలోని పెదతాడివాడ గ్రామం సర్వేనెంబర్ 101-23లో ప్రభుత్వ భూమి గతంలో ఎమ్మార్వో ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టిన బోర్డును తొలగించి ఆ భూమిని ఆక్రమించుకున్నారని ఎమ్మార్వోకి శుక్రవారం పెద్ద తాడివాడ గ్రామ ప్రజలు వినతి పత్రం అందజేశారు. వివరాల్లోకెళితే పెదతాడివాడ గ్రామ రెవెన్యూలో ఉన్న 101-23 ప్రభుత్వ భూమిలో రెండు సంవత్సరాల క్రితం అప్పటి ఎమ్మార్వో గ్రామస్తుల ఫిర్యాదు మేరకు 101-23ప్రభుత్వ భూమి అని నిర్ధారించి బోర్డును ఏర్పాటు చేశారు. ఈ విషయం ఏడు నెలల క్రితం మరోసారి కలెక్టరేట్ స్పందన ద్వారా కబ్జా గురించి ఫిర్యాదు చేశామని అయినా స్పందన ద్వారా ఎటువంటి స్పందన రాకపోవడంతో మూడవసారి మరల డెంకాడ ఎమ్మార్వో దృష్టికి వెళుతున్నామని ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారి నుండి ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఏనుగుల మృతిపై సీపీఎం విచారం

విశాలాంధ్ర - పార్వతీపురం: భామిని ప్రాంతంలో శుక్రవారం వేకువజామున జరిగిన సంఘటనలోనాలుగు ఏనుగుల గుంపు మృత్యువాత పడటం పట్ల సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. మన్యం జిల్లాలో భామిని మండలం గురండిగ్రామంలోవిద్యుత్ ఘాతానికి మరణించినట్లు తెలిసిన వెంటనే ప్రజలంతా అయ్యో పాపం అని అనుకోవడం జరిగిందన్నారు. నోరులేని మూగజీవులకు జరగడం చాలా బాధాకరమైన విషయమని, విద్యుత్ ట్రాన్స్ఫారంల దగ్గర సరైన జాగ్రత్తలు తీసుకొని ఉండిఉంటే ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండేవని తెలిపారు. ఇప్పటికైనా ఏనుగుల విషయంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వలసిన అవసరం ఎంతైనా ఉందని, మిగిలిన ఏనుగుల సంరక్షణ, తరలింపు గూర్చి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సిబిఎస్ఈలో
కురుపాం విద్యార్థిని ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర - కురుపాం: సిబిఎస్ఈ పది ఫలితాలు లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కురుపాం విద్యార్థిని లాత్విక.కాదా ..469/500 .ఈమె కవిరాయనీ ఇంగ్లీషు మీడియం స్కూల్ లో చదువు తుంది..పాఠశాల లో రెండో స్థానంలో నిలిచింది....తండ్రి కురుపాం నియోజకవర్గ సాక్షి ఇన్చార్జి చంద్ర మౌళిగాను ,తల్లి అనూరాధ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. స్థానిక సరస్వతీ విద్యానికేతన్ పూర్వ విద్యార్థిని కావడం తో యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలిపారు..

స్థానిక శాఖా గ్రంథాలయంలో
వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర-పాలకొండ: ఐదవ రోజు శనివారం తంపటాపల్లి డ్రాయింగ్ మాష్టర్ గొర్లె మురళి పాల్గొన్నారు. అతను పిల్లలకు డ్రాయింగ్ లో కొన్ని ముఖ్యమైన అంశాలు చెప్పారు. కలర్ పెయింటింగ్ మరియు కొన్ని రంగులు కలిపితే ఏ రంగు లు వస్తాయో అవి ఎలా కలపాలో వివరంగా చెప్పారు. తరువాత పెదకాపు వీధి హై స్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు మండల వెంకటరమణ పిల్లలకు నీతి కథలు కొన్ని చెప్పారు. విద్యార్థిని, విద్యార్థులు, 10మందికి పైగా పాల్గొన్నారు. ఇన్‌ఛార్జి గ్రంథాలయ అధికారి గణేష్ బాబు పాల్గొన్నారు. రేపటి కార్యక్రమంలో పిల్లలకు మట్టితో బొమ్మలు ఎలా తయారు చేయాలో మురళి మాస్టారు తెలియజేస్తారని, వీలైతే కొందరు బంక మట్టి తీసుకొనిరావాలని తెలియజేశారు.

పనులకు బిల్లులు చెల్లింపులు

విశాలాంధ్ర - పార్వతీపురం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చేపడుతున్న పనులకు బిల్లులు వెంటనే మంజూరు అవుతున్నాయని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంపై కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బలిజిపేట మండలానికి రూ.38 లక్షలు, సాలూరు మండలానికి రూ.4 లక్షలు, పార్వతీపురం మండలానికి రూ.4 లక్షలు చెల్లింపులు జరిగాయని చెప్పారు. రూ.1.42 కోట్ల విలువకు చెందిన బిల్లులు అప్ లోడ్ చేయడం జరిగిందని, త్వరలో జమవుతుందన్నారు.మరో 79 పనులకు చెందిన బిల్లులు అప్ లోడ్ చేస్తున్నారని ఆయన వివరించారు. పనులు పూర్తి అయిన మరుక్షణమే బిల్లులు అప్ లోడ్ కావాలని ఆయన ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చేపడుతున్న పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి చెల్లింపులు చేస్తుందని, పనులు పూర్తి చేసి అప్ లోడ్ చేయడంలో జాప్యం చేయరాదని చెప్పారు.

బాడంగిలో పులి సంచారం

విశాలాంధ్ర - తెర్లాం/బాడంగి: బాడంగి మండలంలో పులిగుమ్మి, బ్రహ్మన్న వలస, రామచంద్రాపురం, ఆకులకట్ట ప్రాంతాల్లో కొండపై గురువారం సాయింత్రం శుక్రవారం ఉదయం పులి సంచరించినట్లు అడుగులు గుర్తించామని ఫారెస్ట్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. మెరకముడిదాం మండలంలో ఉత్తరావల్లి, డి. వెంకంపేట పరిసర ప్రాంతాల్లో తిరిగినట్లు పులి అడుగులు గుర్తించామని, గొర్రెలు మేకలు పశువులు కాసిన కాపరులు జాగ్రత్తగా ఉండాలి అని అయా గ్రామాల్లో తెలిపారు. అలాగే జీడి, మామిడి పంటలను కాపలా కాసే రైతులు జాగ్రత్తలు వహించాలి అని ఫారెస్ట్ అధికారి శ్రీనివాస్ తెలిపారు.

విద్యార్థులకు హాస్టల్ సదుపాయం కల్పించాలి

విశాలాంధ్ర - బొబ్బిలి: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ వసతి గృహాలు సంబంధిత శాఖల ద్వారా తెరిపించడానికి చర్యలు చేపట్టాలని అఖిలభారత విద్యార్థి సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి బి.రవికుమార్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు తాసిల్దార్ రాజారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలభారత విద్యార్థి సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ ఐటిఐ విద్యార్థులకు మరియు ఇంటర్ షిప్ కి హాజరయ్యే విద్యార్థులకు హాస్టల్ సదుపాయం కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సర 3వ సంవత్సర విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ విధానాన్ని తీసుకొని వచ్చిందన్నారు. మరోపక్క మండల కేంద్రాల్లో ఉన్నటువంటి అన్ని హాస్టల్స్ ని మూసివేయడం జరిగిందన్నారు. డిగ్రీ సర్టిఫికెట్ తో ఇంటెన్షిప్ ముడిపడి ఉందని దీనివలన విద్యార్థుల ఇంటెన్షిప్ క్లాసులకు సరేనా హాజరు లేకుంటే సర్టిఫికెట్ అందుకోలేని పరిస్థితి ఉందని తాసిల్దార్ గారికి తెలియజేశారు. ఎక్కడ నుంచో వచ్చి చదువుకుంటున్న దూరపు ప్రాంత విద్యార్థులకు వసతి లేక కారణంగా రోజూ ప్రయాణం చేసి రాకపోవడం, ఇక్కడ ఉండడానికి వసతి లేకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ విద్యా సంవత్సరం నష్టపోయే పరిస్థితి విద్యార్థులకు ఏర్పడుతుందన్నారు. అందుకే సంక్షేమ హాస్టల్స్‌ని తెరిపించి, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు పాల్గొన్నారు.

మొక్కజొన్న రైతుల ఇబ్బందులను పరిష్కరించండి

విశాలాంధ్ర-జామి: మొక్కజొన్న కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తున్న రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ మయూర్‌అశోక్ సూచించారు. శుక్రవారం మండలంలోని అన్నంరాజుపేటలో ఉన్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసారు. ఈసందర్భంగా పొలాల్లో మొక్కజొన్న నూర్పు చేస్తున్న రైతుల వద్దకు వెళ్ళి వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. మండలంలోని అత్యధికంగా అన్నంరాజుపేట ప్రాంతంలో మొక్క జొన్న సాగు చేస్తారని, అందుకే ఇక్కడే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వ్యవసాయాధికారి పి. కిరణ్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా కొనుగోలు కేంద్రంకు సంభందించిన తూకాలను, తేమశాతాన్ని జెసి పరిశీలించారు. కొనుగోలుకు సంభందించి వివరాలను మార్క్‌ఫెడ్ ఎండి విమల జెసికి వివరించారు. ఈపరిశీలనలో జెసి వెంట స్థానిక తహశీల్దార్ జి. హేమంత్‌కుమార్ ఉన్నారు.

వేసవి సెలవుల్లో పని విధానాన్ని వ్యతిరేకించిన ఫ్యాప్టో

విశాలాంధ్ర - బెలగాం : వేసవి సెలవులలో ఉపాధ్యాయులు పని చేయాలనే విధానాన్ని వ్యతిరేకిస్తున్నట్లు జిల్లా పార్టీ చైర్మన్ వి. ధనుంజయనాయుడు సెక్రటరీ జనరల్ ఎస్. మురళి మోహన్ రావు తెలిపారు. రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు అన్ని జిల్లాల డిఈఓల ద్వారా ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ ఇవ్వాలని నిర్ణయం మేరకు పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎడి కు వినతిపత్రాన్ని అందచేశారు. వేసవి సెలవులలో ఉపాధ్యాయులకు ఎస్.సి.ఈఆర్.టి నిర్దేశించిన బాధ్యతలను కానీ, విలన్ రీడింగ్ కార్యక్రమాలకు గాని, పదవ తరగతి పరీక్షలలో ఫెయిలైన విద్యార్థులకు అదనపు తరగతులకు సంబందించిన గాని కమీషనర్ నుండి గానీ డిఈఓల ద్వారా గాని హెచ్ఎంల ద్వారా గాని రాతపూర్వక ఉత్తర్వులు ఇవ్వకుండానే పని చేయించి కుంటున్నారని ఈ విదానాన్ని ఫ్యాప్టో వ్యతిరేకిస్తుందని, పని చేయించుకున్న వారికి ఆర్జిత శెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు కె. రమేష్, నల్ల బాలకృష్ణ, ఎం. శివున్నాయుడు, పిసిహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జీవో నంబర్ 1 కొట్టివేతపై హర్షం

విశాలాంధ్ర-రేగిడి : జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిరంకుశంగా జారీ చేసిన జిఓ నెం 1 కొట్టి వేస్తూ హై కోర్టు ఇచ్చిన తీర్పుపై తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు కావలి ప్రతిభా భారతి, రేగిడి మండలం టిడిపి యువ నాయకులు కిమిడి వినయ్ కుమారు లు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం పోరాం గ్రామంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రోడ్ షోలు, బహిరంగ సభలు, ప్రదర్శనలు, నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ నెం 1 రద్దు చెయ్యాలని డిమాండ్ చేస్తూ హైకోర్టులో వేసిన రిట్ పిటిషన్లను హైకోర్టు కొట్టి వేసి ప్రజాస్వామ్య విలువలు కాపాడిందని కొనియాడారు. పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించేలా ప్రభుత్వం జిఓ రూపొందించిందన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే పోలీస్ యాక్ట్ 30కు భిన్నంగా జీవో నెం. 1 జారీ చేశారని హైకోర్టు వ్యాఖ్యానించడం రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టన్నారు. ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని నజీర్ కోరారు. ఈ కార్యక్రమంలో రాజాం నియోజకవర్గ నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భార్యాభర్తలు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర - బెలగాం: మందు తాగవద్దని విషయంలో భార్యాభర్తలు గొడవపడి ఇద్దరూ ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన శుక్రవారం జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జియ్యమ్మవలస మండలం చినదోడిజ గ్రామానికి చెందిన కొండగొర్రి అప్పారావు కూలి పని చేసుకొని ఉంటున్నాడు. తనకు త్రాగుడు అలవాటు ఉంది. అందుకు అతని భార్య సాయి ఎందుకు రోజూ మందు తాగుతావని అడుతుంది. మందు విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగి శుక్రవారం తెల్లవారు జామున తన భార్య చేతి గాజును చితక్కొట్టి మద్యంలో కలుపుకుని త్రాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. వెంటనే అతని భార్య సాయి కూడా గాజు పగలగొట్టి ముక్కలు త్రాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. గమనించిన అతని మేనమామ 108వాహనం ద్వారా చినమేరంగి పి. హెచ్.సికి తీసుకొని వెళ్లగా అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

లచ్చయ్యపేటలో ఫ్యామిలీ ఫిజిషియన్

విశాలాంధ్ర- బెలగాం : సీతానగరం మండలం లచ్చయ్యపేట గ్రామంలో శుక్రవారం 104 ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రామ్ సీతానగరం పి.హెచ్.సి వైద్యాధికారి పి. ఉషారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయోవృద్ధులకు ఎక్కువగా బిపి, షుగర్, రావడం, వాటి వలన కంటి చూపు తగ్గడం మిగతా వ్యాధులు సోకడం జరుగుతుందని, ఇలాంటి వారందరికి అన్ని వైద్య పరీక్షలు చేసి వారికి కావాలసిన మందులు ఇస్తు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించడం జరిగిందని అదే విధంగా వారి ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది పర్యవేక్షించాలని ఆమె సూచించారు. అదే విధంగా బిపి, షుగర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి, గర్భిణీలుకు, బాలింతలకు అన్ని వైద్య పరీక్షలు చేసి వారికి కావలసిన మందులు అందజేశారు. ప్రజలందరూ ఈ వైద్య సేవలు వినియెగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది, దుర్గాప్రసాద్, ప్రసాద్, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.